# జాతీయ ఈ - పరిపాలనా ప్రణాళిక

## పౌరునికి కావలసినదేమిటి ?

ప్రభుత్వం యొక్క కార్యకలాపాలను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా మెరుగుపరచి, ప్రభుత్వం అందించే సేవలు పౌరులకు సమర్ధవంతంగా అందించేందుకు జాతీయ ఈ-పరిపాలనా ప్రణాళిక (ఎన్ఇ జి పి) రూపుదిద్దుకుంది. ఈ-పరిపాలనను పౌరులకు మరింత అందుబాటులోకి తేవడం ద్వారా, దాని సమర్ధతను మరియు జవాబుదారీతనాన్ని పెంచడం ద్వారా సమాచార సాంకేతిక పరిజ్ఞానం (ఐ సి టి) ఈ-పరిపాలనలో ప్రముఖ పాత్ర వహిస్తుంది. ఈ - పరిపాలన అంటే ప్రభుత్వాధికారులకు, పౌరులకు మధ్యన సత్సంబంధాలు ఏర్పరచటమే కానీ కేవలం ప్రభుత్వాధికారుల బల్లల మీద ఎక్కువ కంప్యూటర్లు పెట్టడం కాదు.

## ఈ - పరిపాలనకు, పౌరులకు మధ్యన ఉండే సంబంధాలు :

- అధిక మొత్తం జనాభాను ప్రభావితం చేసే కీలకమైన సేవలను గుర్తించి, ఆ సేవలను సమర్ధనీయంగా అందించడానికి వాటికి కావలసిన విధనాలలో మార్పులు చేసి చట్టాలను, నిబంధనలను సవరించి పునరుద్ధరించడం,
- ప్రభుత్వాధికారులు, పౌరులు కలిసి మరింత సులభంగా పనులు చేసుకోవడానికి ఉదాహరణకు, ఎలక్ట్రానిక్ పరికరాల ద్వారా అవసరమైన పత్రాలను పంపడం, అనుమతి పత్రాలను పొందడం వంటి వాటితో పౌర భాగస్వామ్యాన్ని మెరుగుపరచడం,
- ప్రభుత్వ కార్యకలాపాలను మరింత పారదర్శకం చేయడం ద్వారా ప్రభుత్వం యొక్క జవాబుదారీతనాన్ని పెంచడం,
- చిన్న వ్యాపారాలు చేసుకునే వారికి తక్కువ సమయంలో మరియు వ్యయంతో ప్రభుత్వంతో వ్యవహారాలు నిర్వహించడం ద్వారా అభివృద్ధి లక్ష్యాలకు తోడ్పడడం, గ్రామీణ ప్రజలకు, సాంప్రదాయికంగా అరకొర సేవలు అందుతున్న వారికీ సమాచార మరియు సాంకేతిక సామర్ధ్యాలను అందించడం,
- అధికతర ప్రభుత్వ సమాచారాన్ని అందుబాటులోకి తేవడం,
- పౌరుల సంతృప్తి స్థాయిల గురించిన సమాచారాన్ని సేకరించడం.

## దేశీయ వాణి: పౌరులకు కావలసినదేమిటి ?

ప్రభుత్వం నుండి ప్రజలు ఏమి ఆశిస్తారో అన్న దానిని అర్ధం చేసుకోవడానికి పీ. డబ్ల్యూ. సి. 5 రాష్ట్రాలలో - ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర, తమిళ్ నాడు, రాజస్థాన్, మరియు జార్ఖండ్ రాష్ట్రాలలోని వివిధ ఆదాయ వర్గాలు, విద్యా స్థాయిలు, కులాలు, వయస్సులు, స్త్రీ పురుషులపై ఒక పరిమితమైన, రూపరహిత సర్వే జరుపబడింది. ఇది ఒక గుణాత్మకమైన సర్వే.

"పౌరులకు కావలసినదేమిటి" అనే సర్వేలో తెలుసుకున్న సమాచారం ఆధారంగా, ఈ-పరిపాలన లోని అంశాలను అత్యంత ప్రముఖమైనవి, అతి ప్రముఖమైనవి, మరియు మధ్యస్థ ప్రాముఖ్యత కలిగినవి అని వర్గీకరించారు. వీటిని తిరిగి - సేవలు, సమాచారం, ఫిర్యాదులు గా వర్గీకరించారు. సర్వే ఫలితాలను విశ్లేషించినప్పుడు పౌరులు ఈ క్రింది అంశాలపై ఈ-పరిపాలన దృష్టి పెట్టాలని స్పష్టమైన తీర్పునిచ్చారు:

(ఎ) పౌరుల ఆదాయాన్ని పెంచే సామాజిక భద్రతా రంగాలు,

(బి) ఆరోగ్యం మరియు విద్య - (ఈ పేర్కొన్న వరుసక్రమంలోనే)

ఇప్పుడు చూస్తే ఇది అంత పెద్ద విషయంలా కనిపించక పోయినప్పటికీ, ఇది ఎంత ముఖ్యమైనది అంటే ఈ-పరిపాలనకు నిధులను సమకూరుస్తున్న వివిధ సంస్థలు తమ ప్రస్తుత లక్ష్యాలను విశ్లేషించుకుని వాటిని తిరిగి ఏర్పరచుకోవలసిన అవసరం ఉంది.

### అత్యంత ప్రముఖమైన అంశాలు

a) సామాజిక భద్రతను కల్పించే ఈ-పరిపాలనా అంశాలు / ఆదాయాన్ని పెంచే రంగాలు.

| | సేవలు | సమాచారం | ఫిర్యాదులు |
|---|---|---|---|
| | | **ఉపాధి** | |
| 1 | • రోజ్ గార్ యోజన<br>• ఉద్యోగ వార్తలు | • స్వయంఉపాధి పథకాలు<br>• ఉద్యోగ ప్రకటనలు | • గ్రామాల్లో రోజ్ గార్ యోజన కు సంబంధించిన అధికారులపై ఫిర్యాదులు |

| | | | |
|---|---|---|---|
| **సాంఘీక సంక్షేమం** | | | |
| | • వృద్ధాప్య లేక వితంతు పింఛను<br>• ఎస్.సి./ఎస్.టి. ఉపకార వేతనాలు<br>• ఇతర పింఛన్లు/ ఉపకార వేతనాలు | • దారిద్ర్య రేఖ దిగువన ఉన్న కుటుంబాలకు/వికలాంగుల కోసం విద్య, ఆరోగ్యం, నీటి పారుదల, ఉద్యోగం వంటి రంగాలలో పథకాలు<br>• వివిధ రకాల ఉపకార వేతనాలు & పింఛన్లు మరియు అర్హత ప్రమాణాలు<br>• దారిద్ర్యనిర్మూలన పథకాల పై ఖర్చు పెట్టిన మొత్తం | • పింఛన్లు/ ఉపకార వేతనాలు ఇవ్వడంలో జరిగిన అవకతవకలు<br>• వృద్ధాప్య /అనాథ ఆశ్రమాల నిర్వహణలో జరిగిన అవకతవకలు<br>• మధ్యాహ్న భోజన పథకం అమలులో జరిగిన అవకతవకలు<br>• బి.పి.ఎల్./అంత్యోదయ కార్డ్ ఉన్న వారి ఫిర్యాదులు |
| **వ్యవసాయం / పశు సంవర్ధనం** | | | |
| | • విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు నామమాత్రపు ధరకు పొందడానికి ఈ- పరిపాలనను వినియోగించడం<br>• వ్యవసాయ ఉత్పత్తులు, పాలు మొదలైన వాటి అమ్మకం<br>• నీటి పారుదల నిర్వహణ | • అత్యవసర సరకుల యొక్క ధరల లభ్యత<br>• బజారు (మండి) ధరలు<br>• పంట రుణాలు మరియు భీమా<br>• వ్యవసాయ శిక్షణా కేంద్రాలు<br>• నీటిపారుదల వనరులు<br>• పశు సంరక్షణ మరియు నియంత్రణ | • నాణ్యమైన విత్తనాల, ఎరువుల, పురుగు మందుల కొరత<br>• గ్రామీణ ప్రాంతాలలో పశువుల వైద్యులు లేకపోవడం |

| | | | |
|---|---|---|---|
| ఆహారం | | | |
| | • రేషను షాపులలో నాణ్యమైన సరుకును ఉంచడం | • రేషను షాపు యజమానికి నాణ్యమైన రేషను పంపిణీ చేయడం | • ఆహార ధాన్యాల నాణ్యతా లోపం<br>• బి.పీ.ఎల్. జాబితాలో పేరు చేర్చకపోవడం<br>• అత్యవసర సరకుల యొక్క అధిక ధరలు |

సగటు మనిషికి తటస్థ పడే అత్యంత ముఖ్యమైన సేవలుగా పౌరులు ఈ సేవలను పరిగణిస్తున్నందున వివిధ ప్రాతినిధ్యసంస్థలు (ఏజన్సీలు), మంత్రిత్వ శాఖలు, విభాగాలు కలిసి తప్పనిసరిగా పైన పేర్కొన్న రంగాలలో ఈ - పరిపాలనకు ప్రణాళికను రూపొందించాలి. ఈ సేవలను శీఘ్ర గతిని ప్రవేశపెట్టడానికి ఆయా రంగాలలో కొన్ని రాష్ట్ర ప్రభుత్వాల యొక్క అనుభవాన్ని పలుకుబడి సాధనంగా ఉపయోగించుకోవాలి.

### అతి ప్రముఖమైన అంశాలు

(b) ఆరోగ్య మరియు విద్యా రంగాలలో ఈ-పరిపాలన

| | సేవలు | సమాచారం | ఫిర్యాదులు |
|---|---|---|---|
| ఆరోగ్యం – మహిళలు/శిశువులు | | | |
| | • మందుల లభ్యత<br>• ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు<br>• అంగన్ వాడి కేంద్రాలలోని సదుపాయాలు | • ఆరోగ్య సేవలు, టీకాల కార్యక్రమాలు<br>• కుటుంబ నియంత్రణ | • వైద్యులు/ఆరోగ్య సిబ్బంది కొరత<br>• మందుల కొరత<br>• అంబులెన్సుల కొరత<br>• ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా చికిత్స, మందులు ఇవ్వకపోవడం |
| | | | |

| | | | |
|---|---|---|---|
| | **నీరు & పారిశుద్ధ్యం** | | |
| | • త్రాగు నీటి లభ్యత | • గ్రామాల్లో మంచి నీరు & పారిశుద్ధ్యం మీద ఖర్చు పెట్టిన మొత్తం.<br>• ఇండియా మార్కు II చేతి పంపుల సంఖ్య మరియు వాటిని ఏర్పాటు చేసిన ప్రదేశాలు | • నాణ్యత తక్కువగా వున్న త్రాగు నీరు<br>• చేతి పంపుల నిర్వహణ |
| | **విద్య** | | |
| | • పిల్లలకు మౌలిక విద్య (మాధ్యమిక, ప్రాధమిక, ఉన్నత) అందించడం<br>• పిల్లలకు కంప్యూటర్ విద్య అందించడం | • 10 & 12 తరగతుల ఫలితాలు<br>• పుస్తకాల పంపిణీ పధకలో కావలసిన అర్హతల గురించిన సమాచారం | • ఉపాధ్యాయుల అందుబాటు<br>• ఉపాధ్యాయులు ఆలస్యంగా రావడం<br>• పాఠశాలలలో, కళాశాలలలో క్రీడా సామగ్రి లేకపోవడం<br>• పాఠశాల యూనిఫారాలు నాణ్యంగా లేకపోవడం (పంపిణి చేసిన చోట్లలో),<br>• మధ్యాహ్న భోజన పధకంలో సరఫరా చేసిన నాణ్యత లేని ఆహారం |

పైన పేర్కొన్న సేవలు అతి ప్రధానమైనవిగా పౌరులు నొక్కిచెబుతున్నారు. ఐ.టి.తో సానుకూల పరచిన ప్రక్రియలు ఈ రంగాల యొక్క నిర్వహణా సామర్ధ్యాన్ని ఇనుమడింపచేసి, ఆరోగ్య మరియు విద్యా రంగాలలో

మెరుగైన సేవలను అందిస్తాయి. తొలుత ఈ రంగాలలో ఈ-పరిపాలనను పటిష్ట పరచినట్లయితే, పెట్టిన పెట్టుబడికి సత్ఫలితాలు వచ్చే అవకాశం ఉంది.

## మధ్యస్థ ప్రాముఖ్యత కలిగిన రంగాలు

(c) ఇతర అంశాలు

| | సేవలు | సమాచారం | ఫిర్యాదులు |
|---|---|---|---|
| **రవాణా** | | | |
| | డ్రైవింగ్ లైసెన్సులు | • బస్సుల వేళలు & బస్సులు ప్రయాణించే దారులు | • రోడ్ల దుస్థితి |
| **పన్ను ఆదాయం (రెవెన్యూ) / పంచాయతి / మండల / పురపాలక** | | | |
| | • భూమి ధృవపత్రం<br>• కులం ధృవపత్రం<br>• రాబడి ధృవపత్రం<br>• నివాస ధృవపత్రం<br>• లావాదేవీల మార్పిడి<br>• అమ్మకం / బదిలీ / మార్పిడి / ఇతర లావాదేవీలు | • ధృవపత్రాలు జారిచేయబడిన వారి వివరాలను గ్రామాల్లో పంచుకోవడం<br>• భూమి రికార్డులు | • రెవెన్యూ అధికారి (పట్వారి, తాశిల్దారు) లేకపోవడం<br>• పనులు సరిగా అమలు పరచక పోవడం<br>• గ్రామ సభ భూమి కేటాయించడంలో అవకతవకలు<br>• గ్రామ ప్రజలను అటవీ శాఖ వారు అన్యాయంగా బాధించడం<br>• ప్రభుత్వ పనులకు ఇచ్చే కనీస వేతనాలు అందక పోవడం |

| | | | |
|---|---|---|---|
| | | | • గ్రామ ప్రజలకు ఓటరు కార్డులు అందక పోవడం<br>• గ్రామ పంచాయతి నిధుల నుండి రోడ్ల నిర్మాణం వంటి వాటికి పెట్టిన ఖర్చులలో అవకతవకలు |

ఈ-పరిపాలనా దిశలో రాష్ట్ర ప్రభుత్వాలు  మరియు కేంద్ర ప్రభుత్వాలు గణనీయమైన కృషిని చేసినట్లు మనం తెలుసుకోవడం ఎంతైనా అవసరం. లక్ష్యాధార పథకాల అమలుతో ఈ రంగాలలో పౌరుల యొక్క అవసరాలు తీరే అవకాశముంది

## ఈ-పరిపాలనలో అధిక ప్రాధాన్యత కల అంశాలను గుర్తించడానికి  సూచించిన మార్గం

పౌరులకు సేవలనందించే విభాగాలను ఎంపిక చేయటం కన్నా, పౌరులు కేంద్రంగా కల పరిపాలన మరింత ముఖ్యమైనది.  దీని వలన ఈ సేవలను అందించే వ్యవస్థను  గురించి పూర్తిగా పునరాలోచించ వలసి ఉంటుంది -పౌరులకు ఏ అంశాలు ముఖ్యమైనవో అవి పరిగణన లోకి తీసుకుని, అప్పుడు అన్ని స్థాయిలలో వాటికి అవసరమైన  ప్రభుత్వ సంస్థలను జత చేసి, సేవలను, ఇతరత్రా అవసరమైన ఈ-పరిపాలనా సాధనాలను అందించడం.

పైపెచ్చు పౌరుల అవసరాలు వివిధ ప్రభుత్వ సంస్థలతో,  వివిధ ప్రభుత్వ వర్గాలతో ముడి పడి ఉంటాయి.  కాబట్టి నిజమైన పౌర కేంద్రిత పరిపాలనను సాధించేందుకు అన్ని స్థాయిలలోని ప్రభుత్వం కలిసి వచ్చేలాగ ఒక సమగ్రమైన విధానం కావాలి.   పౌర కేంద్రక విధానం,   వెబ్ టెక్నాలజీ ఆధారిత సింగిల్ సర్వీస్ ఆర్కిటెక్చర్ కలిగి ఉండి పౌరుని పట్ల ఏక దృష్టితో ఉండాలి.
ఇది మొదలు పెట్టడానికి, కొనసాగించడానికి కూడా విశ్వసనీయమైన సేవా కేంద్రాలు, సామర్థ్యాన్ని బాగా పెంచడం ద్వారా వచ్చిన విలువ వృద్ధి, మరియు నమ్మకం, విశ్వాసం పెంచేటట్లు నిరంతరంగా అభివృద్ధి పరచడం అవసరం. పౌర కేంద్రిత సేవలను అందించడాన్ని  నిరంతరం అంచెలంచలుగా కొన సాగే ప్రక్రియగా భావించాలి కానీ ఒక్కసారి చేసి వదిలి వేసే కార్యక్రమం కాదు. ఈ-కియోస్క్ ల పైన పెట్టిన పెట్టుబడికి తగిన లాభం

సమకూర్చే రెవెన్యూ మోడల్ ను, పౌరుల నుండి సుస్థిరమైన డిమాండ్ కల్పించడం మరియు సర్వీస్ ప్రొవైడర్ వంటి అంశాలను సిస్టం డిజైన్ సమయంలో దృష్టిలో ఉంచుకోవాలి.

వ్యవస్థ రూపకల్పనలో ఈ కింది విషయాలను పరిగణన లోనికి తీసుకోవాలి:

- సమాచారం మరియు సేవలను అందించడంలో పౌరులకు పెద్ద పీట వెయ్యడం
- అవగాహన మరియు విశ్వాసం పెంపొందించే కార్యక్రమం
- వీటి ద్వారా అభ్యర్థన (డిమాండ్) ను కల్పించడం
    - పౌరులకు రోజువారీగా అవసరమయ్యే సమాచారాన్ని ఈ-కియోస్క్ ద్వారా అందుబాటులో ఉంచడం,
    - మొదట్లో విశ్వసనీయమైన "కొన్ని" సేవలను అందించడం (ప్రజల విశ్వాసాన్ని చూరగొనడానికి)
- లాభదాయకంగా ఉండి ప్రభుత్వ ఖజానాకు ఎక్కువ రాబడిని సమకూర్చే సేవలకు ప్రాధాన్యత ఇవ్వడం
- వీటి విజయాలపై ఆధారపడి క్రమంగా ఇతర సేవలను ప్రవేశ పెట్టడం